# గాలివాలు

**శ్రీ బొడ్డు బాపిరాజు**

వెంకట్రామయ్య చెప్పుకు పోతున్నాడు. సుందరమ్మ వింటూ వుంది పక్కనే పడుకున్న బాబిగాడికి చెమటపోయకుండా విసుర్తూ. విసే సమయంలో ఏ కొస్త విసనకర్రాగినా బాతులా మెడపైకెత్తుతున్నాడు బాబిగాడు. వెంకట్రామయ్య చెప్పుకుపోతున్నాడు.

'ముందు పోర్టికో, ఆ తరువాత నో వేపు చిన్న గది. పెద్దా చిన్నా వస్తే మాట్లాడడాని కనువుగా. రెండో వేపు ఖాళీగా వుంటుంది విడంబరంగా. సింహద్వారం దాడ్డంతోనే దావిడి, చక్కగా విశాలంగా వుంటుంది. తరవాత దక్షిణంవేపున పెద్దగది. గదిలో బరంపురంనించీ పనివాళ్ళని పిలిపించి చేయించిన పాలగచ్చు పనితనం. గదిలో తోటవేపు, వో దర్వాజా, రెండు పెద్ద పెద్ద కిటకీలు. ఏ చివురాకల్లాడినా గదిలోకి గాలి వస్తుంది. గది ముందు హాలు. అవతల డాబా వసారాలో వో చిన్న గది ఏ సామానుకైనా వుంటుంది. వసారా కొంచెం యెడంగా వంటిల్లు. దీనికీ దానికీ మధ్య ఏ వర్షాకాలములో నయినా తడవకుండా వెళ్లడానికి అరవంకీ కప్పు. వంటగదిలోనే గంజివార్చు గుంటలగాయితూ వూరగాయల బీరువావరకు అన్నీ వుంటాయి. వంటగది పక్కనే పని బడితే పాతికొకులు వేయడానికి వీలుగా భోజనాల చావిడీ, దాన్నానుకొని స్నానాలగది. లెట్రిన్ కూడా. పోతే యింకా చుట్టూ కావలసినంత స్థలం. వాటర్ టాపూ నుయ్యీ రెండూ వుంటాయి. నూతి చప్టానానుకొని అరటిచెట్లు, అంటు మామిళ్ళూ, బత్తాయి చెట్లు, మధ్య మధ్య కొబ్బరి చెట్లూ యిటు వెంపు. అటువైపున నైట్ క్వీనూ, నందివర్ధనా, గులాబీ, చైనా బాక్సు నూరువరాల్లాంటి పూలచెట్లు. వాటి మధ్య పాలరాతి అరుగు. వేసంకాలం వెన్నెల రాత్రులక్కడే పడుకోవచ్చు. అన్నిటికన్నా ముఖ్యంపువ్వులూ కాయలూ అల్లరిమూక కందకుండా ఎత్తయిన ప్రహరీ.'

కలువరేకుల్లాంటి కళ్ళలో గంతులేస్తున్న సంతోషంతో యింతవరకూ వింటున్న సుందరమ్మ 'మెట్లెక్కడ్నించీ?' అంది భర్తతో.

'ఔను మరిచిపోయాను! జ్ఞాపకం చేశావు నయమే!' అన్నాడు, తనెంత పెద్ద పొరపాటు చేశానబ్బా అనుకుంటున్నట్టూ, తన తప్పును చూపిన భార్యకు కృతజ్ఞత చూపుతూవున్నట్టు.

'ఇటు వుత్తరవేపున వుంటాయి. డాబా వెనకపక్కన వంటింటి దగ్గర్నించి కూడా వుంటాయి రెండు చోట్ల నించీ వుండడం మంచిది. ముందెప్పటికయినా పై అంతస్తు పడుతుంది గనుక.' అన్నాడు వెంకట్రామయ్య.

'అంతా సరేగాని గది వొక్కటే అయితే యెలా? మరి మా బాబిగాడికో!' అంది సుందరమ్మ భర్తకేసి కొంటెగా చూస్తూ, పడుకున్న కొడుకు వుంగరాల జుత్తు గోముగా సవరిస్తూ.

'అబ్బో! ఆకోడలు వొచ్చేనాటికి పైనో గదిపట్టే వేయించలేమా?' అన్నాడు, అన్నీ ఆలోచించే వుంచానన్నట్టు వెంకట్రామయ్య.

'ఎలావుంది?' అడిగాడు - దేవుడు మేలుచేస్తే గిస్తే కట్టబోయే డాబాకు తన వూహల్లోనే కట్టుకుంటూ వున్న ప్లాను యింతవరకూ భార్యకు వినిపిస్తూ వెంకట్రామయ్య అడిగాడు.

'మొత్తమంతా ఎంత డబ్బవుతుంది?' అంది సుందరమ్మ తెలుసుకోవాలన్న కుతూహలం కొద్దీ.

'తక్కువలో తక్కువ పదివేలు'—

'పదివేలే!'

'మరేమనుకున్నావ్' అన్నాడు తాపీగా.

వెంకట్రామయ్య చాలా నిదానస్థుడు. తనూ తన వుద్యోగమేమిటో అదే కాని వొకరి జోలీ సొంటే అక్కర్లేదు. అలా అని నన్ను ముట్టకు నామాల కాకి రకం మాత్రం కాదు. ఇరుగు వచ్చనకూ పచ్చనకూ, పొరుగు అక్కరకూ సక్కరకూ ఆదుకొనే స్వభావం. అతనికి తగిందేను సుందరమ్మ కూడా. ఆవాడ కట్టందరికీ ఆ భార్యా భర్తలంటే మంచి అభిప్రాయం వుంది.

అతని చదువుకూ తండ్రి సుస్తీకి పోయింది పోగా మిగిలిన పిత్రీయం గోదావరి కాలవకింద సుక్షేత్రమయిన పొలం నాలుగెకరాలు, ముసలితనంలో మూలుగుతూవున్న ఆ పాతకొంప. వెంకట్రామయ్యకు బాంక్‌లో వుద్యోగం. నెలాఖరునాటికి ఎలవెన్నులన్నీ కలుపుకుని నూట యాభైరూపాయిలు చేతిలో పడతాయి. సుందరమ్మ పల్లెటూరి పిల్లవడంచేత స్వతహా పొదుపుగలదవడంచేతా ఆ జీతంతోనే సరిపెడుతూ కొస్తా కూస్తా ఎక్కువయితే కవులు సొమ్ములోసరిపెడుతూ మిగిలిందానితో ప్రతియేడూ యేచీరో యే వెండి సామానో యేమిరియం గాజులో యేర్పరుచుకుంటూ వస్తూవుంది. కాపరానికివచ్చిన ఆరేళ్లకు బాబిగాడు పుట్టాడు. వాడికిప్పుడు రెండెళ్లి మూడోయేడు.

వెంకట్రామయ్య ఆ వీధిలో పుట్టి ఆ వీధిలో పెరిగాడు. అయితే అవచ్చును గాని అతను చిన్నతనంలో గుంటాపిన్నీసు గిల్లీదండూ ఆడుకొన్న అప్పటి వీధికీ ఇప్పటి వీధికీ పోలికేలేదు అప్పుడు ఆ వీధికొసన యీనాందారు సుబ్బయ్యగారి డాబా తప్ప అన్నీ పాత పెంకుటిళ్లేను! ఇప్పుడు ఆ వీధవాళ్లని చెప్పుకోతగ్గ పాతవాళ్లు చాలామంది యిళ్లూ వాకిళ్లూ అమ్ముకుని ఏమయిపోయినారో? ఎక్కడ తలదాచుకున్నారో? ముప్పాతికవంతంతా క్రొత్తవాళ్లే. ఖాళీ జాగాలన్నీ చక్కని డాబాలయినాయి. పాతకొంపలు మేడలయ్యాయి. అద్దెకోసమే కొందరు కొత్తగా కట్టించారుకూడా. ఇద్దరు వకీళ్లు వొక డాక్టరూ వచ్చారా వీదికి. మొగలో వున్న డాబాలో కొత్తగా వెలిసిన 'పళనిసుబ్రమణ్యకేఫ్'తో ఆ వీధికే కొత్త అందం వచ్చినట్లయింది.

వెంకట్రామయ్యలాటి యే నలుగురైదుగురివో తప్ప మిగతావన్నీ యీమధ్య కొత్తగా తీర్చికట్టినవే. వాటిని చూస్తూ వుంటే వెంకట్రామయ్య కా పాతకొంప మరీ పాతదయిపోతూవుంది. కిళ్లీకొట్టు కనకరాజు, మణియారీకొట్టు పద్మనాభం చూస్తూ చూస్తూ వుండగానే తన కళ్లయెదట అందక్కని రేడియో మోడల్ డాబాలు వేశారు. తనకంటే అన్నివిధాలా లొజ్జనుకున్న వాళ్లు కూడా పదేళ్ల యీ మధ్య చాలామంది మేడలూ మిద్దెలూ కట్టారు. తానుమాత్రం ఆ పాతకొంపను పట్టుకు ప్రాకులాడుతున్నాడు అసమర్థుడిలా. అతని మనస్సు మెరమెరలాడింది.

ప్రతివర్షాకాలం నేయించాలి. పాతి

కొంపయినా పని బాగానే పెడుతుంది. పాతికా యాభైకి పనకొడి వూరుకుంటాని కూడా వీల్లేదు. వంటింట్లో వానదేవతలు కాపురం వుంటారు. గది మరీ అధ్వాన్నం. చావిడి సరేసరి. తృప్తిగా రెండుముద్దలు తింటానికి తగినచోటులేదు ఆ మసిపారిన వంటింట్లోతప్ప; వొకప్రక్క బొగ్గులబుట్ట, మరోప్రక్క పొయ్యిలో బూడిద, పయిన పేర్చిన కట్టె పుల్లలు, గోడల మూలల బొద్దింకల కుటుంబాలు—చూస్తూ వుంటే అతనివొళ్లు గరిపొడిచేది. గోచిపాతలాంటి కొంప. చిట్టడవి పెరిగి చుట్టూకోవలసినంత స్థలంవుంది ఎందుకూ కొరగాకుండా. అక్కడికీ వెంకట్రామయ్యా వీలైనప్పుడల్లా ఏదో మరమ్మతు చేయిస్తూనేవున్నాడు. చావిడి గది గచ్చు చేయించాడు. గదిలో టాపు వేయించాడు. మల్లెపువ్వులా పరచిన తెల్లటి దుప్పటినిండా తెల్లారేసరికల్లా పై కప్పు దుమ్మూ దుమారం పడి ఖరాబుచేయడం తప్పించ దప్పట్నించీ స్నానాలకని రేకు పసారా వేయించాడు. రెండుగజా లెత్తున సిమెంటు పోతరాళ్లతో ప్రహరీకట్టించాడు. ఎన్ని చేసినా పాతకొంప పాతకొంపే!

వంటింటిదే మరీ గొడవగావుంది. ఎక్కణ్ణించి వస్తాయో పందికొక్కులు రోజూ వంటిల్లంతా తవ్వేపోస్తాయి. తెల్లారేకొ మట్టి కుప్పలన్నీ గొత్తిపొయ్యలేక సుందరమ్మ విసుక్కుంటుంది. పెట్టినమూతలు పెట్టినట్టుండవు. బద్దకించి యే కూరగాయలో బయట పెడితే చాలు ప్రొద్దుటికి కొరికి ముక్కలు వేస్తాయి. 'కొంచెం మా వంటింటి సంగతి చూద్దురు! ఏ నాపరాయో వేయించండి బాబూ!' అంటూ సుందరమ్మ మధ్య మధ్య రిమైండర్లు వార్నింగులివ్వడం 'పంట రానియ్ ముందు దానిపనే చూస్తా సరా?' అని వెంకట్రామయ్య సర్ది చెప్పడం పరిపాటయింది. ఇప్పటివరకూ యింటికి పెట్టిన మరమ్మతుల డబ్బుతో క్రొత్తయిల్లే కట్టించుకోవచ్చుననుకున్నాడు వెంకట్రామయ్య.

ఒక సుముహూర్తాన వెంకట్రామయ్య తన మనస్సులో కలిగిన సంకల్పాన్ని భార్య సుందరమ్మ చెవిని వేశాడు' చిన్న డాబా కట్టించాలని వున్నదని. ఆమె దానికి కావసిందాని కన్నా యెక్కువగానే ప్రోత్సాహం చేసింది.

అప్పట్నించీ ఆ దంపతుల మధ్య కట్టబోయే యింటిని గురించీ పెట్టబోయే గోడ బీరువాల్ని గురించీ సలహాలూ సంప్రదింపులూ ఎక్కువయాయి.

ఆదివారం వచ్చిందంటే చాలు యిక అతని మనస్సుకు స్తిమితం వుండదు. ఆలోచనల్తో బుర్ర వేడెక్కిపోతుంది. ఎంత సేపూ తనలో తానే యిల్లు కట్టి నచ్చలేదని పడగొడుతూవుంటాడు. అక్కడ కిటికీ బాగుండదని యిక్కడ, యిక్కడ దర్వాజా అక్కర్లేదని అక్కడా, యిటుకంటే దొడ్డి అటు వుసులని, యిల్లా యిల్లంతా మారుస్తూ మధ్య మధ్య 'కరణేషు మంత్రీ' అన్నట్టు సుందరమ్మ ఆలోచన అడగందే అతనికి తృప్తిలేదు. ఆమె యేమంటుందో కూడా అతనికి తెలుసు ముందే. 'నేనే మెరుగుదునండి, మీకు నచ్చినట్టు చేయండి.' ఎప్పుడూ ఆమె సమాధానమిదే.

ఆఫీసులో నలుగురి స్నేహితుల్తో చెప్పాడు కొత్త డాబా కట్టిస్తున్నానని వెంకట్రామయ్య. కొంచెం దగ్గరవారనుకున్న వారినల్లా అందంగా అమరిగ్గా వుండే ప్లానివ్వమని అడిగాడు. చాలామంది ఎవరికి తోచిన ప్లాను వారు చెప్పేవారు. వెంకట్రామయ్య అన్నీ శ్రద్ధగా విన్నాడు. ఒక స్నేహితుడు చెప్పినట్టు సి. యమ్. ఐ. వారికి వ్రాసి '60 డిజైన్సు ఫర్ యువర్ న్యూహోమ్' అన్న పుస్తకము తెప్పించాడు. భార్యా తనూ అయిదారు రోజులపాటు ఆ అరవై యిళ్ళ మంచి చెడ్డలు చర్చించుకున్నారు. చివరి కందులో వొక్కటీ నచ్చలేదు.

వెంకట్రామయ్యకు దూరపు బంధువు, తోటి గుమాస్తా, స్నేహితుల్లో ఆంతరంగికుడు సోమసుందరం. అతని సలహా ప్రకారం ఈ ప్లాన్లతో పుస్తకాల్తో తల బద్దలు కొట్టుకోడంకంటే కొత్తగా కడుతూవున్నవి కాని కట్టి కాపురాలున్నవి కాని ప్రత్యక్షంగా చూచి నచ్చిన దాన్ని ఎంచుకోవడం మంచి పద్ధతని వొప్పుకున్నాడు.

ఆ రోజునుంచీ ఎక్కడ ఏ డాబా కడుతూవున్నా, కంటికానిన యే చిన్న డాబా కనపడ్డా వెళ్ళి చూసి యింటి యజమానితో సౌకర్యాల్ని గురించి మంచీ చెడ్డా అడిగి తెలుసుకుని చివరికి సెలవు తీసుకుంటూ తనూ వొక డాబా కట్టించాలని వుందనీ అందుకు చూస్తున్నానని చెప్పేవాడు. యిలా కొన్నాళ్లు తిరిగాక అతనికి ముఖ్యంగా తేలిందేమిటంటే ప్రతి గృహస్థుకీ తన యిల్లు బాగావున్నా ఏదో వొక అసౌకర్యం శాపంపెట్టినట్టు మిగిలిపోతూ వుంటుందనేదే.

ఈమధ్య వెంకట్రామయ్యను కొత్తవాళ్లు పలకరిస్తున్నారు. వడ్రంగం మేస్త్రీలూ కలప అడితివాళ్లూ యినపకొట్లవాళ్ళూ నవ్వులతోనూ నమస్కారాలతోను ప్రారంభించిన పరిచయాల్ని బలపరుస్తున్నారు.

వెంకట్రామయ్య యిల్లు కట్టించాలని అనుకుని ఆరు నెల్లు గడిచాయి. అసలైన ప్లాను చిక్కీ చిక్కకుండా వుంది. రాత్రి కలల్లోనూ కలవరింతల్లోనూ యింటిగొడవలే. ఏదో పని మొదలు పెడితే అన్నీ అప్పుడే కుదురుతాయి అన్నది అతనికంతగా నచ్చలేదు. అన్నీ క్షుణ్ణంగా ఆలోచించుకునే పని ప్రారంభించాలని అతని వూహ. ఏదో తప్పవస్తే చెరిపి సరిచేయడానికిది కూడికా సొచ్చపేత కాదు. ఒక్క పొరపాటు జరిగిందంటే వున్నంతకాలం మన్ని వెక్కిరిస్తూనే వుంటుంది. యిల్లుకట్టడమంటే మాటా? 'కట్టేవాళ్ళందరూనో' అంటే అది వాళ్లిష్టం. ఇవీ అతని భావాలు.

వెంకట్రామయ్య విషయమెలావున్నప్పటికీ సుందరమ్మకుమాత్రం వంటగది యెలా వుండాలో తేల్చి ప్లానిచ్చారు యిరుగూ పొరుగూ. ఆమె తన బరువు తప్పిపోయినట్టు తృప్తిగా నిట్టూర్పుతీసుకుంది. ఆమె పైకెవరితో చెప్పలేదు కానివుంకో మెట్టుపైనేవుంది. ఇల్లుకట్టడమెలానూ తేలిపోయింది. గనుక గృహప్రవేశపు భోజనాలకు ఏమేం చెయ్యాలో ఎవర్నెవర్ని పిలవాలో ఆలోచించుకుంటూవుంది. అటు అత్తింటివేపువార్నీ యిటు పుట్టింటివేపువార్నీ కొంచెం యెడమైనాసరే అందర్నీ పిలవాలి. తను యీ యింటిగడప తొక్కాక యిదే పెద్దక్కర. బ్రదికి బాగుంటే ఎప్పటికో బాబిగాడి పెళ్లి తప్ప మరోటి కనిపించడమే లేదు. సుందరమ్మ తియ్యని కలలు కంటూవుంది.

వెంకట్రామయ్య ఆఫీసుకు వెళ్ళాక తనింత తిని యిల్లు సద్దుకుని తలుపుకు గొళ్లెం పెట్టి బాబిగాడితో పక్కని ప్లీడరుగారింటికో యెదుర్నె షాహుకార్లయింటికో వెళ్ళడం ఏ పచ్చీసో అష్టాచెమ్మో వైకుంఠపళమో ఆడుకుంటూ అయిగవుతూ వుందనగానే 'ఆయన వచ్చే వేళయిం'దంటూ వెంకట్రామయ్య వచ్చే వేళకో గడియముందే వచ్చి కాఫీకి బొగ్గులు, పొయ్యి రాజెయ్యడం సుందరమ్మ కలవాటయింది.

ఈమధ్య మధ్యాన్నపు మహిళా సమా

(55-వ పేజీ చూడండి)

వేదాంతి: "మనం యింతో అంతో యితరులకు సాయం చేయడానికే పుట్టామని గుర్తు వుంచుకోండి"

శ్రోత:- "అయితే యితరు లెందుకు పుట్టినట్లండీ?"

—శ్రీమతి సావిత్రి, సామిరెడ్డి పల్లె.

# గాలివాలు

(11-వ పేజీ తరువాయి)

వేశాల్లో సుందరమ్మగారి డాబా ముఖ్యావార్తయిపోయింది. 'మీరు పెద్దలు నాకేం తెలియదు దగ్గరుండి యెలా పురమాయిస్తారో యేమిటో' అంటూ ప్లీడరుగారి తల్లిమీద వంటింటిభారం, అలానే గృహప్రవేశం నాటి అప్పడాలు వడియాలు అన్నీ తలా వకరిమీదా పెట్టి అభయం తీసుకుని తను తేలికపడ్డా ననుకుంది సుందరమ్మ.

ఒక పంట రావడం ఖర్చవడం అయిపోయింది. రెండో పంటకూడా వస్తూవుంది. వెంకట్రామయ్య డాబా యింకా కృత్యాద్యవస్థలోనేవుంది. ఒకరోజున సోమసుందరం యాదాలాపంగా అడిగాడు 'ఇంటి కోసం యెంత జాగ్రత్త పెట్టావోయి?' అని.

'అందుకంటూ చిల్లికానీ లేదు.'

'ఎలా కడదామనుకున్నావ్?'

'పొలం అమ్మేస్తున్నా—'

సోమసుందరానికి గుర్తొచ్చింది. రామసుబ్బయ్య తనతో 'ఎక్కడైనా మంచి పొలం అమ్మకానికి వస్తే చూడవోయ్' అని చెప్పి వారంకూడా కాలేదు. వెంకట్రామయ్య పొలం తనకు తెలుసు గోదావరి నీటి పారుబడి. ఊరివులారం అంతా చేలోనే వుంటుంది. పంట కొలవ తూము మొగనే పొలం. ఇంట్లో కాలుమీద కాలువేసుక్కూచున్నా కట్టుబడి పన్నెండు బస్తాలు చొప్పున కాళ్ళ దగ్గిరికి తెచ్చిస్తారు. వందా, యాభై యెక్కువయినా రామసుబ్బయ్య కిప్పించాలనుకున్నాడు. 'తనతో చెప్పకుండా బేరం ఖాయం చెయవద్దని వెంకట్రామయ్యకు చెప్పాడు.

రామసుబ్బయ్యా వాళ్ళరైతూ వెళ్ళి పొలం చూచుకున్నారు. ఆ ప్రక్కనే రెండుమళ్ళ కవతల ఆయనకో నాలుగెకరాల పొలంకూడా వుంది. అదీ యిదీ యెవరికిచ్చినా చూచుకుంటాని కందుబాటులో వుంటాయి. పొలమ్మీద మోజుకుదిరింది. అద్దంలావున్న మడికట్టూ అదీ చూచి రైతుకూడా తప్పకుండా పుచ్చుకోమన్నాడు.

సోమసుందరం అటు చెప్పి యిటు చెప్పి వెంకట్రామయ్య అనుకున్నదానికంటే అయిదారు వంద లెక్కువగానే బేరం కుదిర్చాడు. మొత్తం నాలుగెకరాల పొలం యకరం రెండువేల ఆరువందలు చొప్పున పదివేల నాలుగువందలకి ఫయిసల్ చేశాడు.

వెంకట్రామయ్య కోరికలు పంటకొచ్చాయి. పోటుపొడిచిన సముద్రంలా అతని మనస్సు ఆలోచనలనే తరంగాల మీద ఆకాశం అంటుకుంతూ వుంది. అటు పొలం డబ్బురావడం, యిటు యింటికి పునాదులు వేయడం. ఇంతటితో ఆపాత కొంప పీడ విరగడైపోతుంది. పందికొక్కులసేవ పెళ్ళానికి తప్పిపోతుంది. — తనకి వూపిరి తిరగనిపని. ఇటుక కొనడం, సున్నం ఆడించడం, కావలసిన కలప అయితే అయింది మంచి రంగూన్ టేకే కొంటే తీరిపోతుంది. సిమెంటు కిప్పుడు ఫరవాలేదు. కిటికీ సువ్వలే సంపాదించాలి. దానికి ముందే ఆలోచించి వుంచాడు. — ఆ వడ్లా బత్తులూ తాపీ పనివాళ్ళూ చిత్రిక పట్టిందే పట్టి తోమిందే తోమి వొకటే సబ్బు రాస్తారు. అలా కాకుండా జాగర్తగా చూడాలి. తన కాఫీసు గొడవే సరిపోయిరి. సెలవు పెడితే నయమే. అందాకా సుందరమ్మనే జాగర్తగా అజమాయిషీ చేస్తూ వుండమనాలి. ఆవిడ వట్టి అమాయకం మనిషి! వీళ్ళ కిలాడీ కనిపెట్టలేదు — ఓ రెణ్ణెల్లపాటు మామగార్ని వొచ్చి వుండమంటే రైటు. ఆయన వ్యవహర్త. కాని వొక పట్టాన కదిలే రకం కాదు. ఎప్పుడూ ఏ పొలమో తోటో దొడ్డో అంటిపెట్టుకునుంటాడు, తను లేకపోతే అన్ని పనులూ ఆగిపోతా యన్నట్టు. ఆయనకు నచ్చ చెప్ప లేమా - అనుకున్నాడు ధీమాగా.

ప్రొద్దుట్నించీ వెంకట్రామయ్య మాంఛి హుషారుగా వున్నాడు. ఆరోజున మూడింటికి రామసుబ్బయ్యగారింటికి వెళ్ళడం యెగ్రిమెంటు రాసివ్వడం బజానాక్రింద మూడు వేలు తీసుకోవడం. అతనికేం తోయ్యడం లేదు. ఇల్లంతా కలతిరుగుతున్నాడు. సుందరమ్మ ఏ పని చేసుకుంటూన్నా వెనక వెనకే తిరుగుతూ యేదో చెపుతాడు. ఆవిడ వినిపించుకోవడం లేదని అనుమానంకొద్దీ మధ్య మధ్య నేవో ప్రశ్నలు వేస్తూ తనతోపాటు ఆవిడ్నీ పిచ్చి దాన్ని చేస్తున్నాడు. ఎప్పుడు మూడవుతుందా అని భోజనా లయాక ఒంటి గంట దగ్గిర్నించే నిమిషాలు లెక్కపెట్టుకుంటున్నాడు. రెండింటికల్లా స్నానం చేసి ముస్తాబై - 'ఉష్మా అవుతూ వుంది. కాఫీకి నీళ్ళు కాగబెట్టూ వో పది నిమిషా లాగితే ఫలహారం చేసి వెడుదురు గాని -' అన్న భార్య మాట వినిపించుకోకుండానే బయల్దేరాడు. ఎదురుగుండా వచ్చి చేతు లిస్తూ వున్న బాబిగాడ్ని ఎగరేస్తూ 'బాబీ! మేడ కట్టిద్దామురా?' అన్నా డానందం వొలికిస్తూ. కుర్రాడూ వచ్చీ రాని మాటల్తో 'మేలా మేలా' అంటూ ముద్దులు గునుస్తూ తండ్రి జేబులో పెన్ను లాగాడు. ఇంకో వాడి ముచ్చట్లు వింటూవుంటే ఎక్కడ టయిమయిపోతుందో అన్నట్టు గది గుమ్మాన్నానుకుని తండ్రీ కొడుకుల తతంగం చూస్తున్న సుందరమ్మకు బాబిగాణ్ణందిచ్చే ఫోజులో ఆవిడ బుగ్గను చిటికేశి సుతారంగా

## 48 సం॥ లు
## గ్యారంటీ మందులు

అంగనరముల బలహీనత పోగొట్టియధా ప్రకారం సంతోష సౌఖ్యముల కలిగించుటకు నపుంసక తైలం రూ 10/-. వి. పి రూ 1/4-

యికమీదట గర్భం రాకుండా అపుటకు, లోపలికి సేవించే మందు, గర్భ నిరోధిని 1 సీసా రూ. 10/- వి. పి. 1-4-0

సిద్ధమకరధ్వజం మాత్రలు—శీఘ్ర స్ఖలనం ఆపి ,కాళ్లు, నడుమునొప్పులు పోయి, ధాతుపుష్టి బలంకలిగించుటకు సీసా రూ 10 వి పి 1-4-0 కావలసిన వారు రూపాయ పంపేది. రంగూన్, బర్మావారు రూ. 12/- ముందుగా పంపవలెను.

డాక్టర్. రత్నం సన్స్ మెడికల్ హాల్,
మలకపేట బిల్డింగ్స్ — హైద్రాబాదు.

అమృతమువంటి
## అనంగప్రభాయాకుతి

సుందరమైన యౌవ్వనానికి ప్రకాశవంతమైన తేజస్సుకు. ఉత్తమమైనది. ధాతువును గట్టిపరచి వృద్ధిచేయును బలహీనతచెందిన నరములకు శక్తినీ, పటుత్వమును చేకూర్చును సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగలసంజీవి.
30 మాత్రలు రు. 10, 15 మాత్రలు రు. 5.

### మదన మంజరి ఫార్మసీ

184, చైనాబజారు రోడ్డు, మద్రాసు.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు పార్కురోడ్డు
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడు
వెల్లూరు:- అర్యన్ ఫార్మసీ-ట్రంకురోడు
ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి.

## రత్నప్రదపవేహం

సువర్ణము, క్యాల్షియములు కలిపి తయారుచేయబడినది. శుక్లనష్టము, గుండెదడ, నరముల బలహీనము అతిమూత్రము మొ॥ మేహ వ్యాధులను హరించును. బలమును, కాంతిని, ధాతుపుష్టిని, యిచ్చును అనేక యోగ్యతా పత్రాలు కలవు డబ్బా రు 3-12-0 వి. పి రు. 1-0-0

ఇండియన్ మెడిసన్ హౌస్,
లక్ష్మీటాకీసు రోడ్డు - విజయవాడ-2.

పెదివి చివర్లు మునివేళ్ళతో ముద్దుగా దూగిస్తూ విలాసంగా వో వింత వూగుతో వెనుతిరిగి వెళ్ళిపోయాడు వెంకట్రామయ్య.

సోమసుందరాన్ని తీసుకుని వెంకట్రామయ్య వెళ్ళేటప్పటికే రామసుబ్బయ్యగారి కచేరి చావిట్లో దస్తావేజులు వ్రాసే రామమూర్తి సాహుకారు రాఘవయ్య మాట్లాడుతూ వున్నారు. రామసుబ్బయ్య వీళ్ళను చూచి 'అనుకున్న సమయానికి సరిగ్గా వచ్చారు' అంటూ తను జరిగి తివాసీ మీద జాగా చూపించాడు, గృహస్థు మర్యాదగా.

ముందేదో పిచ్చాపాటీ సాగింది. చివరికున్న విషయము మాటామాటల్లో తేలిపోయింది. సాహుకారు రాఘవయ్యకు రామసుబ్బయ్య నాలుగు వేలివ్వాలి. – పంట డబ్బూ పాడి డబ్బూ చేతిలో పదివేలు కనబడేటప్పటికి యిల్లు కట్టాలని మొదలు పెట్టాడు. ఆ పనీ యీ పనీ పెరిగి చివరికి పదారు, పదిహేడు వేలయింది. అప్పట్లోనే సాహుకారు రాఘవయ్య దగ్గిర తెచ్చాడు. ఇంతవరకూ తీర్చలేకపోయాడు. రాఘవయ్య బాకీకి తొందర చేస్తున్నాడు. రోజుల్ని బట్టి వొచ్చే పంట అయివేజు కుటుంబ ఖర్చులకే సరిపోడం లేదు. రెండెకరాలమ్మితే బాకీ తీరిపోతుంది కాని రామసుబ్బయ్య కది యిష్టం లేదు. పొలిచ్చే బంగారు ముక్కల్ని తన్నే గన్న పోతును తెచ్చుకున్నట్టు ప్రతి యేడూ యింత ముద్ద పెట్టే భూదేవతను అమ్మేదానికన్నా యీ యిల్లే అమ్మి బాకీపోగా మిగతాది పెట్టి మరో రెండు మడిచెక్కలు కొంటే తనిప్పుడు కన్ను మూసినా ఆ పసికందులిద్దరికీ యేదో బ్రదుకుతెరువేర్పడుతుంది లెమ్మనుకుని సాహుకారు రాఘవయ్యకే తన డాబా పదిహేను వేలకు పరిష్కారం చేశాడు. అతని బాకీపోను పదకొండు వేలు వస్తుంటే అవి పెట్టి వెంకట్రామయ్య భూమి కొంటున్నాడు.


# నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.

కె. సి. ఏ. & కంపెని "ఆయుర్వేదసమాజం"

పెరిదేపి నెల్లూరు జిల్లా.


వెంకట్రామయ్య అంతా విన్నాడు.

రెండు యగ్రిమెంటులూ వ్రాయడం పూర్తయింది. రామసుబ్బయ్య సంతకం చేసి రాఘవయ్య యిచ్చిన బ[illegible]గాడు వేలూ తీసుకున్నాడు. వెంక[illegible]కు యగ్రిమెంటు అందించి సం[illegible]మంటూ మూడు పదిరూపాయల కొత్త కట్టలూ ముందు పెట్టాడు.

సంతకం అవడంతోనే అలవాటు ప్రకారం చెయ్యి కోటుజేబు దగ్గిరికెళ్ళింది.

చెన్న లేదు. గుర్తుకొచ్చింది యిందాక బాబిగాడు తీశాడు. యగ్రిమెంటు చూస్తున్నాడు. అతని కళ్ళకు అక్షరాలు కనబడడం లేదు కట్టబోయే క్రొత్త డాబా పునాదులూ, అంచనా మించి అయిన అప్పూ, అసలీ ఫాయిదాల అంకెలూ, సాహుకారు రాఘవయ్య ఆర్భాటాలూ, బిక్కమొహంతో చూసే సుందరమ్మా శాస్త్రిగాడూ కనిపిస్తున్నారు.

'నా పొలం అమ్మనమ్మను' అంటూ వెర్రికేకపెట్టి చేతిలో యగ్రిమెంటు కాగితాన్ని ఫర్రున చింపి వొక్కంగలో బయట కురికాడు వెంకట్రామయ్య. ★

## ★ కాలక్షేపం ★

(4-వ పేజీ తరువాయి)

నా అర్ధాంగిగా స్వీకరించడం లేదు. వ్యామోహం అనేది మనస్సును మథించి కలవరపెట్టే టటువంటిది. అమన్మథ ప్రభావం ఇక్కడ శూన్యమైంది భస్మమైంది. విశుద్ధమైన త్యాగభావంతో నా శరీరంలోని సగభాగం యీ పార్వతికిస్తాను" అన్నాడు శివుడు. ఎందుచేత? శివుని యెడల ఆపార్వతి అమితమైన భక్తితో ఆత్మసౌఖ్యమును త్యజించి అపర్వతరాజు కూతురు పర్వతాలలో కూర్చుండి తపస్సు చేసింది. ఆ పరమశివునికోసం పార్వతి త్యాగం చేసింది. పార్వతికోసం తన శరీరంలో సగంయిచ్చి శివుడు త్యాగం చేశాడు. మహాత్యాగ పూరితమైన ప్రణయంలో స్త్రీపురుష వైరుధ్యంగాని, వైషమ్యంగాని లేదు. ఈ విధంగా స్త్రీపురుష పరస్పర గర్హణము అనవసరమనీ, అవినాభావ సంబంధం అవసరమనిన్నీ యింతదివ్యంగా బోధించినది యీ పార్వతీపరమేశ్వరరూప పరమార్థంతప్ప మరొకటి కన్పించదు. స్త్రీపురుషతత్త్వములలో ఒకదానినివిడిచి యింకొకటి వ్యర్థమనిన్నీ త్యాగమూర్తులై ధన్యమూర్తులగుటయే సార్థకమనిన్నీ ఉభయతారకమనిన్నీ బోధించగలిగినది సాంబసదాశివమూర్తియను సత్యం. అది నిత్యసత్యం.

*"As unto the bow the cord is*
*So unto the man is woman*
*Though she bends him yet she obeys*
*Though she draws him yet she follows*
*Useless each without the other."*

అని ఒక ఆంగ్లకవి చవులూర వివరించాడు.

"రసికులైన వారు రమణుల కొకవేళ
వంగుటదియు ధర్మవర్తనంబు
విల్లునారి కెపుడు-పేర్మిమై వంగదా

చిత్తజాత రూప-సింగభూప."

ఇది మన పూర్వకవి పద్యం. ఆంగ్లకవి పద్యం కంటె చాలా ప్రాచీనమైనది ★

(50-వ పేజీ తరువాయి)

చిత్రం తీశాడు. ఈ చిత్రంలో అయిదేళ్ళ బాలకుడు ప్రధానపాత్ర. ఈ పాత్రకు తగిన బాలునికోసం చార్లీచాప్లిన్ చాలా అన్వేషించాడు. ఒకరోజున వీధిలో నడుస్తుండగా పేవ్ మెంట్ మీద ఒక పేద కుర్రాడు కనిపించాడు. అతడు వచ్చిపోయేవారి కాళ్ళకింద అరటితొక్కలు పడేస్తూ వారు జారిపడ్డప్పుడు ఏమీ ఎరగనట్టు లోలోపలే ఆనందిస్తున్నాడు. చాప్లిన్ ఆ కుర్రాణ్ణి చూసి ఆగాడు.

"ఏయ్ అబ్బాయ్ ఇటురా. నువ్వు సినిమాల్లో ఆక్ట్ చేస్తావా?"

కుర్రాడు చాలా సీరియస్ గా మొహం పెట్టి "ఆలోచిస్తాను", అన్నాడు.

"మీ నాన్న ఎక్కడున్నాడు?" అని చాప్లిన్ అడిగాడు.

కుర్రాడు కొంచెం ఘాటుగా సమాధానమిచ్చాడు:

"మిస్టర్! మా నాన్న సంగతి నీ కనవసరం. నాకిప్పుడయిదేళ్లు. నా వ్యవహారాలు నేను చూసుకోగలననుకుంటాను."

ఈ జవాబు విని చార్లీచాప్లిన్ వెంటనే ఆ అబ్బాయిని స్టూడియోకు తీసుకుపోయాడు. ఆ అబ్బాయి పేరు జాకీకూగన్.

ఇది జరిగి 33 ఏళ్ళయింది. ఇప్పుడు "జాకీకూగన్ కథ" అనే పేరుతో ఒక చిత్రం తీయబడుతున్నది. ఇందులో జాకీకూగన్ కుమార్తె జోన్ కూగన్ (5 ఏళ్ళ వయస్సు) తన తండ్రి పాత్రనే ధరిస్తున్నది. చార్లీచాప్లిన్ పాత్రను అతని కుమారుడు చార్లీచాప్లిన్ జూనియర్ ధరిస్తున్నాడు. ★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras